# మినీ కథ

కాలానికి సాయంకాలం పూసింది.

రోజంతా సూర్యుడ్ని సిగలో తురుముకున్న ఆకాశం ఇక మోయలే నమ్మో అంటూ సూర్యుడ్ని కొండల కవతల దిగవిడిచి నిరాలంకార శోభితలా నిల్చుంది.

టీ కప్పు చేతిలో పట్టుకుని కిటికీ తలుపుల్ని తెరిచి రోడ్డుకేసి దీర్ఘంగా చూస్తూ కుర్చీలో కూలబడ్డాడు సునీల్. నిస్సత్తువగా వున్నట్టని పించింది. రెండు గుక్కలు టీ గొంతులోకి ఒంపుకున్నాడు. వెచ్చగా తగిలి నరాలు కదిలినట్టు అని పించాయి.

ఎక్కడో లోపం వుంది? ఎక్కడో శ్రుతి తప్పింది? లేకుంటే ఏమిటీ నిరాకార నీరసం, అస్పష్ట అసంతృప్తి. టీ తాగడం పూర్తిచేశాడు. నెమ్మదిగా లేచి గుమ్మం బయటకొచ్చి ప్రక్కనే వున్న మేడ మెట్లను ఎక్క సాగాడు.

పక్షుల్ని మోసుకెళ్తున్న గాలి. చల్లగా వుంది.

చుట్టూ చూశాడు. రెండడుగులేసి పిట్టగోడ మీద కూర్చుని సిగరెట్ వెలిగించాడు. రెండు నెలల నుంచీ ఇదే వేదన. ఇదే ఆలోచన.

తనేమీ చేయలేకపోతున్నాడు. తననెవరో అదృశ్యంగా చేతులు చాచి వెనక్కి లాగేస్తున్నారు. నిరాకరించిన కొద్దీ నిస్సహాయత మీద పడుతోంది. అర్థంకాని అలసత్వం. ఆవేశం లేని జీవత్వం. అనిర్వచనీయ అసహాయత.

అవును. ఎక్కడో లోపం వుంది? ఎక్కడో శ్రుతి తప్పింది!

మరోసారి అనుకున్నాడు.

కాలేజీ గుర్తుకొచ్చింది. 'రష్యా నియంత స్టాలిన్... పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అలవోకగా చెప్పకెళ్ళిపోతుంటాడు. లేచి సరిచేయ బుద్ధేయదు. బియ్యం నల్లగా వుంటాయంటే ఏం చెప్తాం? పిచ్చివాడ్ని చూసినట్టు చూట్టం మినహా.

జీవితం నుంచి ఎంత ఎడంగా వెళ్ళిపోతే కాలేజీలకు అంత గుర్తింపు. ప్రధాన ప్రవాహం నుంచి తమను తాము బహిష్కరించుకోవడంలో ప్రొఫెసర్లకి అంత పట్టుదల.

'ఛా...!' వెగటు పుట్టింది సునీల్‌కి.

తలెత్తి చూశాడు. ఎదురుగా మామిడిచెట్టు. అప్పుడే పిందెలేస్తోంది. పచ్చగా చిరుచిరు పిందెలు. కొద్దిగా వొంపు తిరిగి ఎంతందంగా వున్నాయి. ఎంత చక్కటి పరిమళం.

దగ్గరగా వెళ్ళి కొమ్మని ఆప్యాయంగా తాకాడు.

'కొమ్మా కొమ్మా నన్ను కూడా నీలో కలిపేసుకో
నన్ను కూడా పుష్పించు
ఏ ఒక్కరికైనా ఉపయోగపడేట్టు నాలో తియ్యదనాన్ని
నింపు'

మనసులో అనుకున్నాడు ఆర్తిగా. మామిడి కొమ్మ గ్రహించినట్లే వుంది. గట్టిగా ఆకుల్ని కదిలించి కిలకిలా నవ్వింది.

చీకటి పడింది.

కింద నుంచి పిలుపొచ్చింది భోజనానికి.

''వస్తున్నా వుండమ్మా. అప్పుడే ఏం తొందరొచ్చింది. మీరు తినేయండి. నేను కాసేపాగి తింటాను.''

అసహనం. కనురెప్ప లెత్తాడు. చెట్లను దాటి, పొలాల్ని, బయళ్ళనీ దాటి, కొండల్ని దాటి ఆకాశానికి ఎగబాకిన చూపు చంద్రుడి మీద నిశ్చలంగా నిలిచింది.

'చందమామ నిశాదేవికి శ్రీవారు
నీకూ నాకూ కలల ఏరు
వెన్నెల వానలో నగ్ననేత్రాల హోరు'

కలగాపులగంగా కవిత్వం. అర్థం పర్థంలేని భావైక్యత. నవ్వొచ్చింది. అంత నవ్వులోనూ కంపరమేసింది. దేని మీద? దేనిమీదో తెలిస్తే, ఎందుకో తెలిస్తే ఈ వైయక్తిక వేదనెందుకుంటుంది?

ఏదో చేయాలి! ఏదో సాధించాలి!

ఏమిటది?

ఎందుకీ బోలుతనం?


సునీల్‌కి ఒక పట్టాన అందడంలేదు.

కిందకు దిగాడు. భోజనం చేశాడు. సినిమాకెళ్ళొస్తానని రోడ్డుమీద పడ్డాడు.

'ఆకాశంలో ఒక తార. నా కోసమొచ్చింది ఈ వేళ' పాట తోసుకొచ్చి చెవిలో పడ్డది.

నిజమే! నిజమే! అందరి కోసమూ అందరూ వొస్తారు. నా కోసమే ఎవరూ రానిది! పాటకి అందకూడదన్నట్టు గబగబా నాలుగడుగులు ముందుకేశాడు.

దూరాన తిరుమల కొండ మీదకి వెళ్ళే కాలి దారి కనిపిస్తోంది. కొండ చివర మూడు నామాలు. ధగధగా వెలిగిపోతున్నాయి. భక్త జనానికి పంగనామాలు పెట్టించుకోవడం బహు సరదా. కాస్త అటుగా అడవి



## ఆలంబన

త్రిపురనేని శ్రీనివాస్

పగలబడుతోంది. ఎంత సౌందర్యం వుంది అందులో! ది అలా వ్యాపించి వ్యాపించి ఈ విశ్వమే దగ్ధమైతే!

విధ్వంసం. విధ్వంసం.

యవ్వనం తిరగబడితే విధ్వంసమే. సజావుగా వున్నా మనుకున్నవి అన్నీ వినాశనమే. ఈ దేశంలో యవ్వనానికి ఎందుకిలాంటి ఆలోచనలు వస్తాయి. నిర్మాణ స్పృహ ఎండిపోతోంది ఎందుకు? అలా తగలడ్డది ఈ దేశపు దౌర్భాగ్యం!.

సునీల్ మెదడు కాలం కన్నా వేగంగా సాగుతోంది

నడిచి నడిచి కొండకెళ్ళే రోడ్డుమీదకొచ్చాడు.

క్షణాలన్నీ నిశ్శబ్దాన్ని మోసుకెళ్తున్నాయి. అప్పుడప్పుడూ దాన్ని భగ్నం చేస్తూ ఒకటీ అరా బస్సులు. కొండ దిగేవి కొన్ని, ఎక్కేవి కొన్ని.


ఇంకాస్త ముందుకెళ్ళి రోడ్డువారగా వున్న మైలు రాయి మీద కూర్చున్నాడు. తన ముందు సొమ్మసిల్లిన జ్ఞాపకంలా పరుచుకున్న రోడ్డు. దానికి అవతల క్రమ పద్ధతిలో కట్టబడ్డ 'ఇళ్ళు. ఇళ్ళన్నీ నిద్రలో వున్నాయి. ఇవతల కొండ.

సిగరెట్ వెలిగించాడు. అగ్గిపుల్ల కాంతిలో చూస్తే గడియారంలో కాలం మజిలీ అర్థరాత్రిలో.

'చాలా రాత్రయింది' అనుకున్నాడు.

లీలగా రాళ్ళు గొడుతున్న చప్పుడు వినిపించింది. కొండల దగ్గర రాళ్ళు గొట్టేవాళ్ళు వుండడం సహజం.

'కానీ ఇంత రాత్రప్పుడు కూడానా. కూలీలయినా పగటి పూటే కదా పనిచేసేది' అనుకుంటూ అటుగా సాగాడు.




ఒక వృద్ధురాలు. వృద్ధుడు. చుట్టుపక్కల మరెవరూ లేరు. అర ఫర్లాంగు దూరంలో కొన్ని గుడిసెలు. పగటిపూట అక్కడ పనిచేసేవాళ్ళవి.

ఆర్చుకుపోయిన అందానికి ఆనవాళ్ళుగా ముడుతలు దేలిన శరీరాలతో వీళ్ళిద్దరూ వొంటరిగా కూర్చుని రాతిమీద వులిపెట్టి వులిమీద సుత్తితో కొడుతూ రాళ్ళని చిన్న చిన్న ముక్కలుగా చేస్తున్నారు.

పైన వెన్నెల.

ఎవరో మనిషి వొస్తున్న చప్పుడు విని పని ఆపి సునీల్ కేసి చూశారు.

'ఎవుర్నాయినా నువ్వు ఇంత పొద్దుగాలప్పుడు ఇట్ట బడొచ్చినావు'-వృద్ధుడు.

'వూరికే తాతా. నిద్దర పట్టక అలా వచ్చాను. ఇప్పుడు పనిచేస్తున్నారేంటి' సునీల్.

'యండేళప్పుడు సావలేక... ఈ ఏళప్పుడయితే పానం సల్లగుంటదని. ఏ యాళప్పుడయినా ఈ కట్టం తప్పదు గదా సామి'-వృద్ధురాలు.

సునీల్ మెదడు వొణికింది. ఆర్ద్రత తన్నుకొచ్చింది. తను కోల్పోయినదేదో దొరికినట్లయింది. ఎంత కఠిన మైనది జీవితం!

ఆలోచన మీద ఆలోచన, ఆలోచన, లోచన, చన పేర్చుకుంటూ ఒక వైపున వేనిలా తర్జన భర్జన పడుతుంటే.....

సాఫీగా సరళంగా ఇంత రాత్రప్పుడు కూడా వృద్ధాప్యాన్ని పక్కకు నెట్టి బండరాయి లాంటి జీవితాన్ని ముక్కలు ముక్కలుగా పగలగొడుతూ, రేపటి తిండి కోసం తమ అధీనంలోకి తెచ్చుకుంటూ సాఫీగా, సరళంగా, సాధికారికంగా...

'అవ్వా నువ్వు కాస్త పక్కకు జరుగు. నేను కొడతాను'–వృద్ధురాలి ఆక్షేపణని పట్టించుకోకుండా సునీల్ సుత్తిని అపురూపంగా చేతిలోకి తీసుకున్నాడు.

అప్పుడనుకున్నాడు సునీల్ –

జడత్వ విచ్ఛేదానికి ఆలంబన చైతన్యం. చైతన్యానికి ఆలంబన శ్రమ, శ్రమ. ఈ రాత్రి వేనిలా వికాసంగా వికసించడానికి ఆలంబన ఈ కష్టజీవి!

